ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 60
సంచిక : 181
పేజీలు : 3
బుధవారం, మార్చి 25, 2026
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## వైరా ఆర్టీఏలో ఏసీబీ దాడులు

**-ఎంవీఐ వరప్రసాద్ అరెస్ట్..!**



**టీ మీడియా మార్చి 24, వైరా :**మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఓ కాంట్రాక్టర్ నుంచి నగదు తీసుకుంటున్న వైరా ఎంవీఐ పర్సనల్ అసిస్టెంట్ రాజశేఖర్‌ను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఖమ్మం ఏసీబీ డీఎస్పీ వై రమేష్ తెలిపిన వివరాల ప్రకారం... ఖమ్మం జిల్లా పెనుబల్లికి చెందిన ఓ కాంట్రాక్టర్ 5 టిప్పర్లు, 4 ట్రాక్టర్లతో ఖమ్మంకు నిరంతరం ఇటుక రవాణా చేస్తున్నారు. వైరా మీదుగా వాహనాలు ఖమ్మం వెళ్లేందుకు ఎంవీఐ లంచం డిమాండ్ చేశారని ఏసీబీ డిఎస్పీ తెలిపారు. నెలకు ఒక్కో టిప్పర్‌కు రూ.3200, ఒక్కో ట్రాక్టర్‌కు

మిగతా 4లో

# కేఎంసీలో కుంభకోణం

## అడ్వర్టైజ్‌మెంట్‌పేరుతో దోపిడీ




### నగరం నలువైపులా అనధికార హోర్డింగ్స్

**-ఆస్పత్రులపై కూడా ఏర్పాటు**

**టీ మీడియా, మార్చి 24, ఖమ్మం బ్యూరో:**ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ (కేఎంసీ) అవినీతి కుంభకోణాలకు కేంద్రంగా మారింది. ఇప్పటికే ఆస్తి పన్ను రివిజన్‌లలో బడా బాబులకు మేలు చేయడం, అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలకు సహకరించడం, రోడ్ల ఆక్రమణలకు పాల్పడటం వంటి ఆరోపణలు ఉన్న నేపథ్యంలో, తాజాగా అడ్వర్టైజ్‌మెంట్ రంగంలో భారీ అక్రమాలు వెలుగుచూస్తున్నాయి.

నిబంధనలకు విరుద్ధంగా ఆస్పత్రులు, నర్సింగ్ హోమ్‌ల పై భారీ హోర్డింగ్స్, ప్రచార బోర్డులు ఏర్పాటు చేయడానికి అధికారులే సహకరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. తెలంగాణ సీడీఎంఏ జారీ చేసిన 04-07-2020 తేదీ సర్క్యులర్ నంబర్ 143551/2020/కే2 నిబంధనలను పూర్తిగా ఉల్లంఘిస్తున్నట్లు తెలుస్తోంది.

**టౌన్ ప్లానింగ్ విభాగంలో అవినీతి**

మున్సిపల్ శాఖలో టౌన్ ప్లానింగ్ విభాగం కీలకంగా ఉన్నప్పటికీ, కొంతమంది అధికారులు ఈ విభాగాన్ని ఆదాయం పెంచే మార్గంగా కాకుండా వ్యక్తిగత లాభాల కోసం వినియోగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. మున్సిపల్ ఆదాయాన్ని పెంచాల్సిన చోట అవినీతి పెరిగిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**అడ్వర్టైజ్‌మెంట్ పాలసీ ఏమంటోంది?**

మున్సిపల్ పరిధిలో హోర్డింగ్స్, ప్రచార బోర్డుల ఏర్పాటు కోసం ప్రత్యేక పాలసీ అమల్లో ఉంది. వ్యక్తిగతంగా




భవనాలపై హోర్డింగ్స్ పెట్టడం అనుమతించబడదు. మొత్తం 15 రకాలుగా అడ్వర్టైజ్‌మెంట్స్‌ను విభజించి, కొన్ని ప్రాంతాల్లో పూర్తిగా నిషేధం విధించారు.

**నిబంధనల ఉల్లంఘన**

**నిబంధనల ప్రకారం:**

భవనాలపై, ఆస్పత్రులు, నర్సింగ్ హోమ్‌లు, ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్లు, వాటర్ ట్యాంకులు, విద్యాసంస్థలపై హోర్డింగ్స్ నిషేధం
వాహనాల ముందు భాగంలో బోర్డులు పెట్టరాదు
చారిత్రక కట్టడాలు, విద్యుత్ స్తంభాలపై నిషేధం
జంక్షన్‌లు, రైల్వే క్రాసింగ్స్‌కు 100 మీటర్ల దూరం





GOVERNMENT OF TELANGANA
MUNICIPAL ADMINISTRATION DEPARTMENT
O/o Director of Municipal Administration,
640, A.C. Guards, Hyderabad.

CIRCULAR

Lr.Roc.No.143551/2020/K2. Dated. 04/07/2020

Sub: Advertisement Fee in Municipalities / Municipal Corporations of State (except ...) and Collection of Advertisement Fee and Regulation of Advertisements in Municipalities/Municipal Corporations – Certain instructions – Regarding

Ref:- 1. Telangana Municipalities Act, 2019 (Act. No.11 / 2019)
2. Instructions during review meeting held by Hon'ble Minister MA&UD

****

The attention of the all Municipal Commissioners of the Municipal Corporations (except GHMC) in the State are invited to the subject and reference ... review meeting, it is directed to issue instructions for regulation and levy of Advert... ULBs. Accordingly, inaccordance with instructions ...

తప్పనిసరి
ఓవర్ బ్రిడ్జ్‌లు, 33 కేవీ లైన్స్‌కు 30 మీటర్ల దూరం ఉండాలి
హైవేలపై హోర్డింగ్స్ నిషేధం
మద్యం, ధూమపానం ప్రకటనలు నిషేధితం

**ఖమ్మం నగరంలో పరిస్థితి**

ఖమ్మం నగరంలో నాలుగు వేలకుపైగా బోర్డులు, వెయ్యికి పైగా హోర్డింగ్స్ ఉన్నట్లు అంచనా. వీటిలో సుమారు 70 శాతం నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని సమాచారం. కొన్ని చోట్ల ఒక ప్రాంతానికి అనుమతి తీసుకుని, వేరే ప్రాంతాల్లో హోర్డింగ్స్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

చర్చి కాంపౌండ్ బ్రిడ్జ్, వైరా రోడ్, మయూరి సెంటర్ ప్రాంతాల్లోని భవనాలపై ఏర్పాటు చేసిన హోర్డింగ్స్ ప్రమాదకరంగా ఉన్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని యాడ్ ఏజెన్సీలు

మిగతా 4లో

## డ్రగ్స్ రహిత సమాజమే మన అందరి ధ్యేయం

**పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**టీ మీడియా, మార్చి 24, ముదిగొండ:**మాదకద్రవ్యాల రహిత సమాజాన్ని నిర్మించడమే మన అందరి లక్ష్యం కావాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పిలుపునిచ్చారు. 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ముదిగొండ మండలం మేడేపల్లి గ్రామంలో నిర్వహించిన మత్తు పదార్థాల నియంత్రణ అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే తీవ్రమైన శారీరక, మానసిక మరియు సామాజిక అనర్థాలను యువత గుర్తించాలని సూచించారు. ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసే మత్తు పదార్థాలకు దూరంగా ఉంటేనే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు. ఖమ్మం జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.ప్రస్తుతం ఆల్కహాల్ సేవించడం ఒక ఫ్యాషన్‌గా మారిందని, ఇది ఎంతమాత్రం మంచిది కాదని ఆయన హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలు మరియు వారి స్నేహితుల తీరుపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. విద్యార్థులు చెడు స్నేహాలకు దూరంగా ఉండి కేవలం విద్యపైనే దృష్టి కేంద్రీకరించాలని హితవు పలికారు.ఎక్కడైనా గంజాయి సాగు లేదా డ్రగ్స్ విక్రయాలకు సంబంధించి సమాచారం తెలిస్తే, తక్షణమే టోల్ ఫ్రీ నంబర్ 1908 కు లేదా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా రూపొందించిన పోస్టర్లను కమిషనర్ ఆవిష్కరించారు. అనంతరం సదస్సులో పాల్గొన్న వారందరితో




కలిసి డ్రగ్స్ నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, నార్కోటిక్

మిగతా 3లో





## నాణ్యమైన సేవలకు ప్రతీకలుగా నిలవాలి

**జిల్లా కలెక్టర్ అంకిత్**

**టీ మీడియా, మార్చి 24, అన్నపురెడ్డిపల్లి:**ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు ప్రజలకు నాణ్యమైన సేవలు అందించే ఆదర్శ కేంద్రాలుగా నిలవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు . మంగళవారం అన్నపురెడ్డిపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించిన ఆయన, ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు అన్నపురెడ్డిపల్లి గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, విద్యా మరియు వైద్య సేవల అమలును సమగ్రంగా పరిశీలించారు.మొదటగా ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, మందుల గది, ప్రయోగశాల (ల్యాబ్), ఇన్‌పేషెంట్ విభాగం, స్టాక్ రిజిస్టర్, సిబ్బంది హాజరు రిజిస్టర్‌లను పరిశీలించారు. అవుట్‌పేషెంట్ రిజిస్టర్‌ను పరిశీలించి, రోజువారీగా వచ్చే రోగుల సంఖ్యపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అవుట్‌పేషెంట్ వార్డులో ఉన్న ఒక బాలుడితో

మిగతా 4లో



## సింగరేణిలో బిఎల్ఓల శిక్షణ తరగతులు

**టీ మీడియా,మార్చి24, సింగరేణి(కారేపల్లి):**
ఖమ్మం జిల్లా సింగరేణి మండల ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం మండలంలో గల బిఎల్ఓ (బూత్ లెవెల్ ఆఫీసర్) శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఓటర్ల జాబితా తయారీ, సవరణలు, అర్హులైన కొత్త ఓటర్ల నమోదు, ఓటరు జాబితాలో చనిపోయిన వారి పేర్ల తొలగింపు , కుటుంబ సభ్యులను ఒకే వార్డు లో చర్చే విధానం వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఇంటింటి సర్వే నిర్వహణ, ఫారమ్‌ల 6,7,8 నమోదు చేసి విధానం, బి ఎల్ ఓ యాప్ వినియోగంపై ప్రాక్టికల్ శిక్షణ ఇచ్చారు. ఎన్నికల ప్రక్రియలో బీఎల్ఓల పాత్ర అత్యంత కీలకమని, పారదర్శక ఎన్నికల నిర్వహణకు వీరి సేవలు అవసరమని అధికారులు పేర్కొన్నారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడం,సరైన సమాచారాన్ని అందించడం పై కూడా సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగరేణి తహసీల్దార్ అనంతుల రమేష్, ఎంపీడీవో పి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## 'సింగరేణి యంత్రాలు, కార్మికులతో బొగ్గు తవ్వకం

### సీపీఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా

**టీ మీడియా మార్చి 24, భద్రాద్రి కొత్తగూడెం :** వికేసిఎం ఓసిలో సింగరేణి యంత్రాలతో, సింగరేణి కార్మికులతో మాత్రమే బొగ్గు తవ్వకాలు చేపట్టాలని, అలాగే వీకే సి హెచ్ పి క్రషర్లను సింగరేణి కార్మికులతోనే నడపాలని సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా డిమాండ్ చేశారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఒక్కరోజు నిరాహార దీక్షను కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ సెక్రటరీ వట్టికొండ మల్లికార్జున్ రావు నాయకత్వంలో చేపట్టారు. నిరాహార దీక్ష శిబిరంలో పాల్గొన్న షాబీర్ పాషా ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కొత్తగూడెం పీవీకే5 ఇంక్లైన్ నుండి సత్తుపల్లి ప్రాంతంలో దీర్ఘకాలంగా డిప్యూటేషన్‌పై పని చేస్తున్న జనరల్ అసిస్టెంట్లను సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్లుగా కన్వర్షన్ చేసి కొత్తగూడెం ఏరియాలో పోస్టింగ్ ఇవ్వాలని కోరారు. జీకే ఓ సి నుండి సత్తుపల్లికి వెళ్లిన సింగరేణి ఉద్యోగులందరిని తిరిగి వి కే సి ఎం ఓసి కు తీసుకురావాలని, అలాగే కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు.
ఈ నిరాహార దీక్షలో కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, ఏరియా బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్ రావు, కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి, సుధాకర్, గనిగళ్ల వీరస్వామి, సహాయ కార్యదర్శులు గట్టయ్య, రాము, వైస్ ప్రెసిడెంట్ కత్తెర్ల రాములు, ఆఫీస్ బేరర్లు సందబోయిన శ్రీనివాస్, ఎస్ నాగేశ్వరరావు, బండారి మల్లయ్య, రాజేశ్వరరావు, కర్రు రమేష్, పిట్ కార్యదర్శులు మధుకృష్ణ, కమల్, భుక్య రమేష్, ఎం ఆర్ కే ప్రసాద్, కిషోర్, అలాగే సిపిఐ పార్టీ నాయకులు కంచర్ల జములయ్య, భూక్యా శ్రీనివాస్, ఎస్ కె ఫయ్యుం, భూపేష్ పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలకు అదనపు తరగతి, వాష్‌రూమ్ ఏర్పాటు

**టీ మీడియా మార్చి 24, బూర్గంపహాడ్:**
మండల కేంద్రమైన బూర్గంపహాడ్ బాలుర ఆశ్రమ గిరిజన పాఠశాలకు హైదరాబాద్‌కు చెందిన వెరిస్క్ అనలిటిక్స్ కంపెనీ సంస్థ ఆర్థిక సహకారం సమరిటన్స్ ఫర్ ద నేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఫౌండర్ రామ్‌కుమార్ రూ.3.50 కోట్లతో అదనపు తరగతి గది, వాష్ రూమ్ నిర్మాణాన్ని చేపట్టి మంగళవారం విద్యార్థుల సౌకర్యార్థం అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ ఫౌండర్ రామ్‌కుమార్ లాంఛనంగా ఈ నిర్మాణాలను ప్రారంభించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో గిరిజన విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడం తమ సంస్థ సమాజ బాధ్యతగా పేర్కొన్నారు. తాము చేపట్టే సేవా కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్‌కు దోహద పడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ గిరిజన పాఠశాల హెచ్ఎం మోహన్‌లాల్, ఉపాధ్యాయ బృందంతో పాటు విద్యార్థులు, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



# శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కాలేజీ భారీ వితరణ



**టీ మీడియా మార్చి 24, ఖమ్మం రూరల్ :** ఖమ్మం రూరల్ మండలం పొన్నేకల్ లోని శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో ఈ నెల 25౼26 న జరిగే జాతీయస్థాయి టెక్నీకల్ ఒకల్చరల్ ఫెస్ట్ శ్రీ చైతన్య ఉత్సవ్- 26 లో సామాజిక సేవ అనే అంశంలో భాగంగా మంగళవారం ఖమ్మం పట్టణంలోని 13 అనాథ అలాగే వృద్ధాశ్రమాలను సందర్శించి వారికి కావాల్సిన నిత్యావసర సరుకులు వితరణ ఇవ్వడం జరిగిందని ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మి నారాయణ తెలిపారు. బ్యాంక్ కాలనీలోని ఈశ్వరమ్మ ప్రశాంతి సదన్, జీవన్ సంధ్య ఆశ్రమం ఎన్ఎస్పి క్యాంప్, భవ్య శ్రీ ఓల్డేజీ హోమ్ నాయుడుపేట క్రాస్ రోడ్, మెఫీ స్వచ్ఛంద సేవా సంస్థ ఫర్ చిల్డ్రన్స్ పెద్ద తండా, నేనున్నాను ఓల్డ్ ఏజ్ హోమ్, మదర్ థెరిస్సా ఆశ్రమం బల్లేపల్లి, నేనున్నాను ఫౌండేషన్ ని కళాశాల విద్యార్థులు, సుమారు 500 మంది అనాథ, వృద్ధ ఆశ్రమాల్లో ఉన్న వారికి కావాల్సిన నిత్యవసర సరుకులు అందించినట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా సమాజంలోని స్థితిగతులపై విద్యార్థులకు అవగాహన ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న విద్యార్థులను అభినందిస్తూ, సమాజంలో వివిధ కారణాల చేత ఓల్డ్ ఏజ్ హోమ్స్ లో నివసిస్తున్న వారికి సహాయం చేయడం ద్వారా విద్యార్థులకి సమాజంలో వాస్తవ పరిస్థితులు అవగాహన చేసుకుని, ఎప్పుడూ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులపై ప్రేమానురాగాలు చూపాలని కోరారు. కళాశాల డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యార్థులు చదువులోనే కాకుండా సమాజంలో అన్ని రంగాలలో ముందుండేలాగా ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులచే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డీన్ డాక్టర్ సుదర్శన్, ఏఓ వైశాలి, ట్రైనింగ్ అండ్ ప్లేసెమెంట్ ఆఫీసర్ రాజేశ్, డిప్లొమా ఇన్‌చార్జి కృష్ణ ప్రసాద్, వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ జ్యోతి, డాక్టర్ ప్రణతి, డాక్టర్ చార్యులు, శ్రీకుమార్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మారకద్రవ్యాలను నివారించడమే యువత లక్ష్యం కావాలి

### - డీఎస్పీ పుష్పన్ కుమార్



**టీ మీడియా మార్చి 24,కామేపల్లి :** మారకద్రవ్యాలను నివారించడమే యువత లక్ష్యం కావాలని, డ్రగ్స్ రహిత సమాజాన్ని నెలకొల్పేందుకు యువత పాటు పడాలని డి.ఎస్.పి పుష్పన్ కుమార్ అన్నారు. మంగళవారం 99 రోజున భాగంగా మారకద్రవ్యాల నివారణ దినోత్సవ సందర్భంగా కామేపల్లి లో ఎస్సై పి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, ప్రజలతో కలిసి ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి పుష్పన్ కుమార్ మాట్లాడుతూ యువత డ్రగ్స్ కు అలవాటు పడి జీవితాలను కోల్పోతున్నారని తల్లిదండ్రులు యువతపై ప్రత్యేక దృష్టి సారించి డ్రగ్స్ కు దూరంగా ఉండేలా చూడాలని, పిల్లల భవిష్యత్తుకు మంచి బాటలు వేయాలని, వారి అభివృద్ధికి పాటుపడాలని కోరారు. గ్రామాల్లో కూడా డ్రగ్స్ వేగంగా వ్యాపిస్తుందని యువత దక్షకు అలవాటు పడి జీవితాలను కోల్పోతున్నారని అన్నారు. దర్శన నివారించడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని డ్రగ్స్ అంతమే లక్ష్యంగా కృషి చేయాలని కోరారు. డ్రగ్స్ రహిత తెలంగాణగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని అన్నారు. గ్రామాల్లో ఎవరైనా డ్రగ్స్ అమ్మిన డ్రగ్స్ వినియోగించిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1908 సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సిహెచ్ సుధాకర్, ఎక్సైజ్ ఎస్సై వసంతలక్ష్మి, వైద్యాధికారి నెల్లూరి చందన, ఎంఈఓ వెంకట్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీలు రాంరెడ్డి జగన్నాథరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, మాజీ సర్పంచులు అజ్మీర హరి, రాందాస్, గ్రామస్తులు అంతోటి అచ్చయ్య, రంగయ్య, పోలీస్ సిబ్బంది ఆదినారాయణ, హరి, అంజయ్య, రమేష్, ప్రదీప్, భరత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన భవన్‌ను వెంటనే పూర్తి చేయాలి

### తెలంగాణ గిరిజన సంఘం



**టీ మీడియా,మార్చి24, సింగరేణి (కారేపల్లి):**వైరా నియోజకవర్గ కేంద్రంలో దాదాపు 10 సంవత్సరాల క్రితం మంజూరైన గిరిజన భవన్ ఇప్పటికీ పూర్తి కాకపోవడం తీవ్రంగా ఖండనీయమని తెలంగాణ గిరిజన సంఘం కారేపల్లి మండల కమిటీ అధ్యక్షుడు అజ్మీరా శోభన్ నాయక్, కార్యదర్శి బానోత్ బన్సీలాల్ నాయక్ పేర్కొన్నారు. గిరిజనుల అభివృద్ధి, సామాజిక కార్యకలాపాలకు కేంద్రంగా ఉండాల్సిన గిరిజన భవన్ నిర్మాణం నిర్లక్ష్యానికి గురై మధ్యలోనే నిలిచిపోవడం బాధాకరమని వారు అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అవసరమైన నిధులు కేటాయించి గిరిజన భవన్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో గిరిజన భవన్ అసంపూర్తిగా ఉండటాన్ని నిరసిస్తూ, ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో గిరిజన సోదరులు, ప్రజాప్రతినిధులు, సంఘం నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## బూర్గంపహాడ్‌లో ఇసుక లారీల అడ్డగింత

**టీ మీడియా మార్చి 24, బూర్గంపహాడ్ :** ఇసుక లారీల వల్ల గ్రామంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, మితిమీరిన లారీల రాకపోకలతో సిమెంట్ రోడ్లు సైతం కుంగిపోయి భారీగా గుంతలు ఏర్పడుతున్నాయని ఆగ్రహించిన గ్రామస్తులు మంగళవారం మండల కేంద్రమైన బూర్గంపహాడ్‌లో ఇసుక లారీల రాకపోకలను అడ్డుకున్నారు. మండల పరిధిలోని సోంపల్లి కిన్నెరసాని వాగులో ఏర్పాటు చేసిన అధికారిక ఇసుక ర్యాంపు నుండి గత కొన్నిరోజులుగా ఇసుకను లారీలతో తరలిస్తూ గ్రామస్తులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇసుక లారీలు వెళ్లే మార్గంలో విద్యార్థుల వసతి గృహం, బ్యాంక్, పోస్టాఫీసులు ఉండడంతోనిత్యం వందల సంఖ్యలో విద్యార్థులు, ప్రజలు ఈ రహదారి గుండా ప్రయాణిస్తుండటంతో ఇసుక లారీల రాకపోకల వల్ల ఎలాంటి ప్రమాదం ఎప్పుడు సంభవిస్తుందోనని భయాందోళనలు చెందుతున్నారు. ఈ క్రమంలో అడ్డూ అదుపు లేకుండా వస్తున్న ఇసుక లారీలను గ్రామస్తులు అడ్డుకుని నిరసన తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్ఐ మేడా ప్రసాద్ సిబ్బందితో అక్కడకు చేరుకుని గ్రామస్తులతో మాట్లాడి ఉన్నతాధికారుల దృష్టికి సమస్య తీసుకువెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తామని శాంతింప చేయడంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు.





## చీమలపాడు ఎంఎల్‌హెచ్‌పీ కి జిల్లాస్థాయి అవార్డు

**టీ మీడియా,మార్చి24, సింగరేణి (కారేపల్లి) :** టీబీ ముక్త్ భారత్ అభియాన్ భాగంగా, క్షయవ్యాధి నిర్ధారణ (ఎన్ఎఎటీ టెస్టింగ్)లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన కారేపల్లి మండలం చీమలపాడు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఎంఎల్‌ఎచ్‌పీ చెట్టిపోగు కళ్యాణి జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు అందుకుంది. మంగళవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని డిటిసి కార్యాలయంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ వేణుమాధవ్, జిల్లా టీబీ నివారణ అధికారి సుబ్బారావుల చేతుల మీదుగా కళ్యాణికి అవార్డు తో పాటు ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్న కళ్యాణిని సింగరేణి మండల వైద్యాధికారులు సురేష్, శ్రేష్ట సాఫల్య, రత్న మనోహర్, హెల్త్ సూపర్వైజర్లు, వైద్య సిబ్బంది అభినందించారు.




## మాదక ద్రవ్యాల నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత

### ఈగల్ ఫోర్స్ స్పెషల్ డీఎస్పీ నర్సింగరావు

**టీ మీడియా,మార్చి24, సింగరేణి (కారేపల్లి):** సమాజాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాల్సిన యువత మాదకద్రవ్యాల బారిన పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని ఈగల్ ఫోర్స్ టీమ్ డీఎస్పీ కే.నర్సింగరావు అన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కారేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డ్రగ్స్ నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసదస్సులో ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు.విద్యార్థులు తమ శక్తి, యుక్తులను క్రీడలు, విద్య, ఇతర నిర్మాణాత్మక కార్యక్రమాల వైపు మళ్లించుకోవాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈగల్ టీం(డ్రగ్ లా ఎన్ఫోర్స్మెంట్ ఎలైట్ యాక్షన్ గ్రూప్ టీమ్) సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎక్కడైనా డ్రగ్స్ సరఫరా లేదా వినియోగం జరుగుతున్నట్లు సమాచారం ఉంటే భయపడకుండా పోలీసులకు తెలియజేయాలని కోరారు. డ్రగ్స్ వ్యాపారంపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని, యువత భవిష్యత్తును కాపాడటమే పోలీస్ శాఖ, ఈగల్ టీమ్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు క్రీడా సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సీఐ నూనావత్ సాగర్, ఎక్సైజ్ సీఐ ప్రశాంతి, తాసీల్దార్ రమేష్, ఎంపీడీఓ శ్రీనివారావు, ఎంఈఓ జయరాజు, ఎస్ఐ గోపి, కారేపల్లి సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ) తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి మండలానికి 24 హైమ్యాక్స్ లైట్లు మంజూరు

### ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ మేదరి టోనీ



**టీ మీడియా,మార్చి24, సింగరేణి (కారేపల్లి):** సింగరేణి మండల అభివృద్ధిలో భాగంగా మండలానికి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ హైమ్యాక్స్ సెంట్రల్ లైట్లు మంజూరు చేయించారు.ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో సి ఎస్ ఆర్ నిధుల ద్వారా మండలానికి మొత్తం 24 హైమ్యాక్స్ సెంట్రల్ లైట్లు మంజూరు అయినట్లు సింగరేణి సర్పంచ్ మేదరి వీరప్రతాప్ (టోనీ) తెలిపారు. మంగళవారం కారేపల్లిలో ఐమ్యాక్స్ లైట్లు ఏర్పాటు పనులను ఆయన పరిశీలించారు. హైమ్యాక్స్ లైట్ల ఏర్పాటుతో గ్రామాలలో రాత్రి సమయంలో ప్రజా భద్రతకు భరోసా కలుగనుందన్నారు. ప్రజా అవసరాలను గుర్తించి లైట్లు మంజూరు చేయించిన వైరా ఎమ్మెల్యేకు సర్పంచ్ కృతజ్ఞతలు తెలపారు. సిఎస్ఆర్ నిధులు గ్రామాలకు తెప్పించటానికి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ చొరవ శ్లాఘనీయమన్నారు.

# మహిళలను మభ్యపుచ్చుతున్న రాష్ట్రప్రభుత్వం

### నిధులు కేటాయించకుండా లక్షాధికారులను ఎలా చేస్తారు - ఐద్వా



**టీ మీడియా,మార్చి24, సింగరేణి (కారేపల్లి):**తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను మభ్యపుచ్చుతుందని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ, వైరా డివిజన్ అధ్యక్షురాలు కొండబోయిన ఉమావతి లు విమర్శించారు. సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామంలో మంగళవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జనరల్ బాడీ సమావేశం మూడు. అరుణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మెరుగు రమణ, కొండబోయిన ఉమావతి లు మాట్లాడుతూ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మహిళలు లక్షాధికారులను చేస్తామని హామీ ఇచ్చి ఓట్లు దండుకుందన్నారు. అధికారంలోకి వచ్చాకా ఆరు గ్యారెంటీలో భాగంగా మహిళలకు రూ.2500, స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తామని, మహిళ స్వయం సంఘాల ద్వారా స్వయం ఉపాధి కల్పించి రూ.లక్షాధికారులుగా చేస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి హామీని అమలు చేయడం మరిచారన్నారు. ప్రస్తుతం ప్రవేశపెట్టిన బడ్జెట్లో నిధులు కేటాయించకుండా మహిళలను రూ. లక్ష అధికారులను చేయడం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. గ్రామీణ ప్రాంతంలో పనులు దొరకక పేదలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఉపాధి హామీ పనులలో షరతులు విధించడంతో వ్యవసాయ రంగంలో పనులు దొరకక ఉపాధీ పనులు చేయక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇరాన్ యుద్ధం తో గ్యాస్, ఆయిల్ ఇతర నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. ధరల నియంత్రణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదన్నారు. ఎన్నికల హామీల అమలుకు మహిళా స్వయం ఉపాధికి బడ్జెట్లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మహిళా సంఘం ఉసిరికాయలపల్లి నూతన గ్రామ కమిటీ ని ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులు ముత్తబోయిన లింగమ్మ, తేజావత్ ప్రమీల, సహాయ కార్యదర్శి మూడు అరుణ, ఉపాధ్యక్షులుగా దాసరి మంగమ్మ, కోశాధికారిగా బానోత్ సరోజిని, కమిటీ సభ్యులుగా పచ్చిపాల రాజమ్మ, దాసరి అరుణ, తొట్టి సుశీల, మారుతి కంసల్య, పసుపునుటి మహాలక్ష్మి, లింగమ్మ, సంధ్య తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధురాలు అమరజీవి మల్లు స్వరాజ్యం చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.



## భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ వర్ధంతి

**టీ మీడియా 24, కొనిజర్ల:**చిన్నమునగాల గ్రామంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ ల 95వ వర్ధంతి కార్యక్రమాన్ని డివైఎఫ్ఐ, సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కామ్రేడ్ చింతనిప్పు నరసింహారావు అధ్యక్షత వహించారు.ముందుగా మహిళా సంఘం నాయకురాలు చెరుకుమల్లి రాధ భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కార్యకర్తలు కొవ్వొత్తులతో అమరవీరులకు ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.వర్ధంతి సభలో సిపిఐ(ఎం) కొనిజర్ల మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు మాట్లాడుతూ, భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల త్యాగాల వెనుక ఉన్న దేశభక్తి, విప్లవ ఆలోచనలను వివరించారు. బ్రిటిష్ పాలనలో భారతీయులు ఎదుర్కొన్న కష్టాలను గుర్తుచేస్తూ, స్వాతంత్ర్యం కోసం వారు చేసిన త్యాగం మరువలేనిదని అన్నారు.ఈ కార్యక్రమంలో కంపసాటి శివరామకృష్ణ, చెరుకుమల్లి పురుషోత్తం, పాపగంటి ఆశీర్వాదం, చెరుకుమల్లి మోహన్‌రావు, గుడిమల్లం ధానేష్, గుడిమల్లం మధు, ఇలారుపు మురళి, ఇల్లందుల శ్రీనివాసరావు, చట్టి లక్ష్మయ్య, పాపగంటి కరుణాకర్, కంపసాటి కరుణాకర్, తాత సీతభోగిని నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణినికి 24 హైమ్యాక్స్ సెంట్రల్ లైట్లు మంజూరు

### ఎమ్మెల్యే రామదాస్ నాయక్ కు కృతజ్ఞతలు

**టీ మీడియా,మార్చి24,సింగరేణి(కారేపల్లి):**సింగరేణి మండల అభివృద్ధికి మరొక ముందడుగు పడింది. వైరా ఎమ్మెల్యే రామదాస్ నాయక్ ప్రత్యేక చొరవతో సీఎస్ఆర్ నిధుల ద్వారా మండలానికి మొత్తం 24 ఐమ్యాక్స్ సెంట్రల్ లైట్లు మంజూరు చేశారు. ఈ లైట్లు ఏర్పాటు చేయడం ద్వారా గ్రామాలలో రాత్రి సమయంలో వెలుతురు మెరుగుపడటంతో పాటు ప్రజల భద్రతకు కూడా ఎంతో ఉపయోగపడనుంది.ఈ సందర్భంగా కారేపల్లి సర్పంచ్ మేదరి వీరప్రతాప్ (టోనీ)ఎమ్మెల్యే రామదాస్ నాయక్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మండల అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకారం అందిస్తూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్న ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామ ప్రజలు కూడా ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ, ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు మరింతగా కొనసాగించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## డ్రగ్స్ రహిత సమాజమే మన అందరి ధ్యేయం

ఏసీపీ సోమనాథం, సీఐ మురళి, ఎస్సై సంతోష్, న్యూ లక్ష్మీపురం సామాజిక సేవా కార్యకర్త ఖాసీం బాబు, సామినేని వెంకటేశ్వరరావు, సర్పంచులు చెరుకుపల్లి జగన్నాథం (మేడేపల్లి), తోట వెంకటేశ్వర్లు (కట్టుకూరు), కందుల బాలచందర్ (వెంకటాపురం), ముదిగొండ సర్పంచ్ ఉపేందర్ మరియు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## తెలంగాణ ఉద్యమకారులకు ఘన సన్మానం

**టీ మీడియా 24, ఖమ్మం**

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లాకు చెందిన తెలంగాణ ఉద్యమకారులు కొమ్ము లక్ష్మి, కొరివి ధనలక్ష్మితోపాటు పలువురిని సన్మానించారు. టీయూఎఫ్ అధ్యక్షులు సీమ శ్రీనన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ విప్లవకారిని విమలక్క, టీయూఎఫ్ నాయకులు జ్యోతిరెడ్డి హాజరై మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం సాధించడంతో మహిళల పాత్ర చెప్పలేనిదని అన్నారు. వారు ప్రత్యేక రాజకీయల్లో రావాలని సూచించారు. స్వరాష్ట్ర స్ఫూర్తితో కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు.



## వైరా ఆర్టీఏలో ఏసీబీ దాడులు

రూ.2200 చొప్పున లంచం ఇవ్వాలని డిమాండ్ చేశారు. 5 టిప్పర్లు, 4 ట్రాక్టర్లకు సంబంధించి నెలకు రూ.24800 ఇవ్వాలని సదరు కాంట్రాక్టర్‌పై ఒత్తిడి తెచ్చారు.రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ అధికారులుఅయితే ఆయన అందుకు నిరాకరించటంతో ఇటీవల సదరు కాంట్రాక్టర్ ట్రాక్టర్‌ను సీజ్ చేసి కేసు నమోదు చేశారు. ఆ తర్వాత కూడా తమకు నెలవారీ మామూలు ఇవ్వాలని ఎంవీఐ పట్టుపట్టారని డీఎస్పీ పేర్కొన్నారు. దీంతో బాధితుడు ఏసీబీను ఆశ్రయించారు. మంగళవారం సాయంత్రం సదరు బాధితుడు రూ.24800 నగదును ఎంవీఐ పర్సనల్ అసిస్టెంట్ రాజశేఖర్‌కు అందచేస్తుండగా.. ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నగదు పట్టుకున్న వెంటనే రాజశేఖర్ అక్కడి నుంచి పరారయ్యారు. అనంతరం ఏసీబీ అధికారులు ఎంవీఐ కార్యాలయంలో తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యాలయంలో అనధికారికంగా ఉన్న అవినీతి సొమ్ము రూ.52800 లను గుర్తించి సీజ్ చేశారు. వైరా ఎంవీఐ వరప్రసాద్‌ను అరెస్టు చేసి వరంగల్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరిచేందుకు తరలించారు. పరారీలో ఉన్న రాజశేఖర్ కోసం ఏసీబీ అధికారులు గాలిస్తున్నారు.

## కేఎంసీలో కుంభకోణం




బోర్డు అనుమతులతో హోర్డింగ్స్ ఏర్పాటు చేసి లక్షల్లో అద్దెలు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. బోనకల్లు రోడ్‌లో జీవీ మాల్, మంగళం షాపింగ్ మాల్స్, పలు విద్యాసంస్థలపై మున్సిపల్ అనుమతి లేకుండానే హోర్డింగ్స్ ఏర్పాటు చేసినట్లు సమాచారం. ముస్తఫా నగర్‌లో ఊర్వశి బార్ వద్ద మద్యం కంపెనీ హోర్డింగ్ కూడా చట్టవిరుద్ధంగా ఏర్పాటు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.
స్టేషన్ రోడ్‌లో విద్యుత్ స్తంభాలపై కూడా నిబంధనలకు విరుద్ధంగా ప్రకటన బోర్డులు ఏర్పాటు చేశారు. బైపాస్, గాంధీ చౌక్ వంటి రద్దీ ప్రాంతాల్లో అనధికార బోర్డులు విస్తృతంగా కనిపిస్తున్నాయి.
ఈ వ్యవహారంలో కోట్ల రూపాయలు చేతులు మారినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే మున్సిపల్ అధికారులు ఈ అక్రమాలపై స్పందించకపోవడం గమనార్హం.

(మరిన్ని వివరాలు తదుపరి కథనంలో...)

# నాణ్యమైన సేవలకు ప్రతీకలుగా నిలవాలి

మాట్లాడి, కుక్క కాటు టీకా కోసం వచ్చినట్లు తెలుసుకుని, టీకాలు అందుబాటులో ఉన్నాయా అని విచారించారు.అత్యవసర పరిస్థితుల్లో రోగులను ఏ ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారో, అంబులెన్స్ సౌకర్యం అందుబాటులో ఉందా అనే అంశాలపై ఆరా తీశారు. తనిఖీ సమయంలో మెడికల్ అధికారి అందుబాటులో లేకపోవడంతో కారణాలను ప్రశ్నించగా క్షేత్రస్థాయిలో పర్యటనలో ఉన్నట్లు సిబ్బంది తెలిపారు, వెంటనే మెడికల్ అధికారిని పిలిచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొంతమంది సిబ్బంది యూనిఫాం (ఆప్రాన్) ధరించకపోవడాన్ని గమనించి, విధి సమయంలో తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని సూచించారు. సిబ్బంది డిప్యూటేషన్‌పై అధిక సంఖ్యలో విధులు నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తించి, దీనిపై సమగ్ర నివేదిక సమర్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని ఆదేశించారు.అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. పదవ తరగతి ప్రత్యేక తరగతులను పరిశీలిస్తూ, ఇటీవల జరిగిన ఇంగ్లీష్ పరీక్షపై విద్యార్థులను అడిగి తెలుసుకుని, రాబోయే గణిత పరీక్షకు క్రమబద్ధంగా సిద్ధం కావాలని సూచించారు. ఉపాధ్యాయులు ముఖ్యమైన అంశాలపై దృష్టి సారించి, సులభ పాఠాలను పునరావృతం చేయిస్తూ విద్యార్థులను పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలని ఆదేశించారు.విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధంగా ఉన్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన కలెక్టర్, మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా అని తనిఖీ చేశారు. మెనూలో ఉన్న కొన్ని పదార్థాలు లేకపోవడంపై కారణాలు అడిగి తెలుసుకుని, వడ్డించిన ఆహారాన్ని తిని రుచి చూసి నాణ్యతను పరిశీలించారు. వంటల్లో ఉప్పు అధికంగా ఉన్నట్లు గమనించి, సరిపడ మోతాదులో మాత్రమే వినియోగించాలని సూచించారు. విద్యార్థులకు పోషకాహారం అందించాలంటే మెనూ ప్రకారం అన్ని పదార్థాలు తప్పనిసరిగా వండాలని స్పష్టం చేశారు.స్టోర్ రూమ్‌ను పరిశీలించి నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు, కూరగాయల నాణ్యతను తనిఖీ చేశారు. ఎండాకాలంలో కూరగాయలు త్వరగా పాడయ్యే అవకాశం ఉన్నందున తాజా, నాణ్యమైన కూరగాయలను మాత్రమే వినియోగించాలని ఆదేశించారు. మెనూలో ఉన్న బీట్‌రూట్, పాలకూర అందుబాటులో లేకపోవడంపై ప్రశ్నించారు. కిచెన్ గార్డెన్ ఏర్పాటు గురించి విచారించి, ఆర్ ఓ ప్లాంట్ నుంచి వచ్చే వేస్ట్ వాటర్‌ను శుభ్రత పనులకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలో ట్యాపుల లీకేజీ గమనించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూలి , ప్రభుత్వ విద్యాసంస్థలు మరియు ఆరోగ్య కేంద్రాలు ప్రజలకు నాణ్యమైన సేవలు అందించే ముఖ్య కేంద్రాలని తెలిపారు . విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం, పరిశుభ్ర వాతావరణం కల్పించడం అత్యవసరమని తెలిపారు. పదవ తరగతి విద్యార్థులు క్రమబద్ధంగా చదువుతూ ఉత్తమ ఫలితాలు సాధించాలని, ఉపాధ్యాయులు వారికి సమగ్ర మార్గదర్శనం అందించాలని సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రతి రోగికి సమయానుకూలంగా వైద్య సేవలు, ఔషధాలు అందుబాటులో ఉండేలా చూడాలని, టీకాలు మరియు అత్యవసర మందులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులను వేగంగా ఉన్నత స్థాయి ఆసుపత్రులకు తరలించేలా అంబులెన్స్ సేవలు సిద్ధంగా ఉండాలని, రిఫరల్ వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.సిబ్బంది విధుల్లో క్రమశిక్షణ పాటిస్తూ యూనిఫాం నిబంధనలు తప్పనిసరిగా అమలు చేయాలని, బాధ్యతాయుతంగా సేవలు అందించాలని హెచ్చరించారు. ప్రజలకు మెరుగైన విద్యా, వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోదని, లోపాలు గుర్తించిన పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట మెడికల్ అధికారి ప్రియాంక, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స

### -తల్లి ప్రాణాలు కాపాడిన వైద్య బృందం

**టీ మీడియా, మార్చి 24, చింతూరు:**చింతూరు సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్‌సీ)లో మంగళవారం అరుదైన మరియు క్లిష్టమైన శిశువు జననం చోటుచేసుకుంది. మండలంలోని ఎర్రంపేట గ్రామానికి చెందిన గర్భిణి, సుమారు ఆరు నెలల గర్భంతో మూడు రోజుల క్రితం చెకప్ కోసం ఆసుపత్రికి చేరుకుంది. విధుల్లో ఉన్న డాక్టర్ రమణరావు ఆమెను పరిశీలించగా, గర్భంలోని శిశువుకు తీవ్రమైన అభివృద్ధి లోపాలు ఉన్నట్లు గుర్తించారు. వైద్యుల ప్రకారం, శిశువులో మెదడు మరియు పుర్రె ఎముకలు సరిగా అభివృద్ధి చెందకపోవడం (అనేన్సఫెలీ) వల్ల ఈ పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి సందర్భాల్లో శిశువు పుట్టిన వెంటనే ప్రాణాలు కోల్పోయే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు.ఈ కేసు పిండంలో ఉన్న పుట్టుకలోపాల కారణంగా అత్యంత క్లిష్టంగా మారింది. ముఖ్య లోపాలు ఇలా ఉన్నాయి:పుర్రె ఎముకలు సరిగా అభివృద్ధి చెందకపోవడం,మెదడు కణజాలం బయటకు కనిపించడం,మెనింగోమైలోసెల్ అనుమానం,తల్లి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటం,తల్లి ప్రాణాలకు ముప్పు ఉన్న నేపథ్యంలో, సీహెచ్‌సీ వైద్య బృందం తక్షణమే స్పందించి అత్యవసరంగా లోయర్ సెగ్మెంట్ సిజేరియన్ సెక్షన్ (ఎల్ఎస్‌సీఎస్) శస్త్రచికిత్స నిర్వహించింది. ఈ శస్త్రచికిత్స ద్వారా తల్లి ప్రాణాలను విజయవంతంగా కాపాడారు.వైద్యులు, నర్సింగ్ సిబ్బంది , సహాయక సిబ్బంది సేవలను ఆసుపత్రి యాజమాన్యం అభినందించింది.

# నిధులు పూర్తి స్థాయిలో వినియోగించాలి..

### -జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**టీ మీడియా, మార్చి 24, ఖమ్మం:**ప్రణాళిక ప్రకారం ఎస్సీ అభివృద్ధి నిధులు పూర్తి స్థాయిలో వినియోగించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్, వివిధ శాఖలలో ఎస్సీ అభివృద్ధి ఫండ్ పై సంబంధిత అధికారులతో సమీక్షించారు.వ్యవసాయ శాఖ, హార్టికల్చర్, మహిళా శిశు సంక్షేమ శాఖ, రోడ్లు భవనాల శాఖ, ప్లానింగ్, మిషన్ భగీరథ, ఎన్పీడీసీఎల్, ఎస్సీ అభివృద్ధి శాఖ, మొదలగు వివిధ శాఖల పరిధిలో ఎస్సీ అభివృద్ధి ఫండ్ నిధుల వినియోగంపై చర్చించిన కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి ఎస్సీ అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రతి శాఖ పరిధిలో షెడ్యూల్ కులాల లబ్ధిదారు లకు ప్రాధాన్యత ఇవ్వడం కోసం ప్రత్యేకంగా నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ శాఖ పరిధిలో సాగు ఆధునీకరణ, ఇతర అభివృద్ధి పథకాలు ఎస్సీ రైతులకు అమలు చేయడంలో కొంత వెనుకబడి ఉన్నామని, రాబోయే సంవత్సరంలో మరింత మెరుగ్గా ప్రణాళిక సిద్ధం చేసుకుని వచ్చిన నిధులను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. హార్టికల్చర్ విభాగంలో ఆయిల్ పామ్, మైక్రో ఇరిగేషన్ పథకాలలో ఎస్సీలకు కేటాయించిన లబ్ధిదారులు 20 శాతం కూడా చేరుకోకపోవడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలో ఆరోగ్య లక్ష్మీ స్కీంను మరింత మెరుగ్గా అమలు చేసి పూర్తి స్థాయిలో నిధులు వినియోగించాలని అన్నారు. ప్రతి శాఖకు విడుదల చేసే నిధులలో ఎస్సి లకు, ఎస్టీలకు తప్పనిసరిగా ఖర్చు చేయాలని అన్నారు. ఎస్సి అభివృద్ధి నిధుల వినియోగంపై రిపోర్ట్ పకడ్బందీగా తయారు చేసి పంపాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా



రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, ఈడీ ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, సిపిఓ ఏ. శ్రీనివాస్, డిడబ్ల్యూఓ వేల్పుల విజేత, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, డిఆర్డీవో కె. శ్రీరామ్, పిడి హౌసింగ్ బి. శ్రీనివాస్, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, పోలీస్, విద్యుత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సాయి మెరిట్ హైస్కూల్‌లో ‘పిల్లల రక్షణ

## డ్రగ్స్ నిర్మూలన’పై అవగాహన సదస్సు

**టీ మీడియా, మార్చి 24, ముదిగొండ :**నేటి యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని మెరిట్ విద్యాసంస్థల అధినేత కందుల శంకరయ్య పిలుపునిచ్చారు. ముదిగొండ మండల పరిధిలోని సాయి మెరిట్ హైస్కూల్‌లో ‘ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక’లో భాగంగా విద్యార్థుల భద్రత మరియు డ్రగ్స్ నియంత్రణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూరంపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పలు కీలక సూచనలు అందించారు.
మత్తుకు దూరం -- భవిష్యత్తుకు ఆధారం
ఈ సందర్భంగా కందుల శంకరయ్య మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో డ్రగ్స్ అనే మహమ్మారి యువతను పట్టిపీడిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి దశ నుంచే చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, క్రమశిక్షణతో కూడిన విద్యే ఉన్నత శిఖరాలకు చేర్చుతుందని పేర్కొన్నారు. డ్రగ్స్ వాడకం వల్ల కలిగే శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలు మరియు అవి కుటుంబాలపై చూపే ప్రతికూల ప్రభావాలను విద్యార్థులకు వివరించారు.

**పిల్లల భద్రతలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పాత్ర**

పిల్లల రక్షణలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని ప్రధానోపాధ్యాయులు సూరంపల్లి వెంకటేశ్వర్లు సూచించారు. విద్యార్థులు పాఠశాల పరిసరాల్లో గానీ, బయట గానీ అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పెద్దలకు సమాచారం అందించాలని తెలిపారు. అపరిచితులు ఇచ్చే వస్తువులు, తినుబండారాలు స్వీకరించకూడదని



హెచ్చరించారు.

**విద్యార్థుల ప్రతిజ్ఞ**

కార్యక్రమం అనంతరం విద్యార్థులందరూ డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేస్తామని, మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంచుతాయని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రహదారిపై 'మృత్యుపాశం'..

**కేబుల్ గుంతలతో వాహనదారుల విలవిల**

**టీ మీడియా, మార్చి 24, పాల్వంచ:**పట్టణంలోని జాతీయ ప్రధాన రహదారిపై ఒక ప్రైవేట్ నెట్‌వర్క్ సంస్థ తవ్విన భారీ గుంత వాహనదారులకు యమపాశంగా మారింది. కేబుల్ పనుల కోసం రోడ్డును తవ్విన సదరు సంస్థ, పని పూర్తయిన తర్వాత గుంతను పూడ్చకుండా అలాగే వదిలేయడంతో స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రమాదాల నిలయంగా మారిన రహదారి**

ఈ రహదారి గుండా నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనదారులకు గుంత సరిగా కనిపించకపోవడంతో వాహనాలు స్కిడ్ అయి కిందపడుతున్నాయి. ఇప్పటికే పలువురు గాయపడినట్లు సమాచారం.

**శ్రీరామనవమి వేళ పెరగనున్న రద్దీ**

దక్షిణ అయోధ్యగా పిలువబడే భద్రాచలం పుణ్యక్షేత్రానికి వెళ్లే ప్రధాన మార్గం ఇదే. ఈ నెల 26న శ్రీరామనవమి వేడుకలు జరగనున్న నేపథ్యంలో వేలాది మంది భక్తులు ఈ మార్గం గుండా భద్రాద్రికి చేరుకోనున్నారు. ఇలాంటి కీలక సమయంలో రహదారిపై ప్రమాదకర గుంతలు ఉండటం భక్తుల భద్రతపై ఆందోళన కలిగిస్తోంది.



**అనుమతులు ఉన్నాయా?**

జాతీయ రహదారిపై ఇలాంటి పనులు చేపట్టాలంటే ఆర్ అండ్ బి అధికారుల నుంచి ముందస్తు అనుమతులు తప్పనిసరి. అయితే ఈ నెట్‌వర్క్ సంస్థకు అనుమతులు ఉన్నాయా లేదా అన్నది అనుమానంగా మారింది.

**నిమ్మకు నీరెత్తినట్లు అధికారులు**

ఈ సమస్యపై పర్యవేక్షణ చేయాల్సిన ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాత్రిపూట ఇక్కడ ప్రయాణం చేయడం అంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.

జిల్లా కలెక్టర్ మరియు ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి గుంతను పూడ్చి ప్రమాదాలను నివారించాలని స్థానికులు కోరుతున్నారు.



## సెల్ఫ్ డిఫెన్స్ ట్రైనింగ్ ధ్రువీకరణ పత్రాల ప్రదానం

**టీ మీడియా, మార్చి 24, చింతూరు:**చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కేంద్ర ప్రభుత్వ పీఎం ఉషా పథకం ఆర్థిక సహకారంతో సెల్ఫ్ డిఫెన్స్ ట్రైనింగ్ పూర్తి చేసుకున్న మహిళలకు మంగళవారం ధ్రువీకరణ పత్రాల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం గురించి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రత్న మాణిక్యం మాట్లాడుతూ, ప్రస్తుత సమాజంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల నేపథ్యంలో స్వీయ రక్షణ ఎంతో అవసరమని తెలిపారు. విపత్కర పరిస్థితుల్లో తమను తాము రక్షించుకునే నైపుణ్యం ప్రతి మహిళకు ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా ఒంగోలు రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీకి చెందిన ఎన్. లక్ష్మి మాట్లాడుతూ, సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ ద్వారా శారీరకంగా మాత్రమే కాకుండా మానసికంగా కూడా ధైర్యం పెరుగుతుందని చెప్పారు. వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి మహిళ ఈ శిక్షణను పొందాలని, రాణి రుద్రమదేవి వంటి ధైర్యవంతులుగా ఎదగాలని ఆకాంక్షించారు.వైస్ ప్రిన్సిపాల్ ఎం. శేఖర్ మాట్లాడుతూ, నేటి పరిస్థితుల్లో బాలికలు స్వీయ రక్షణలో నైపుణ్యం సంపాదించుకోవడం అత్యవసరమని పేర్కొన్నారు.పీఎం ఉషా కోఆర్డినేటర్ జి. వెంకట్రావు మాట్లాడుతూ, ఆడపిల్లలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శిక్షణ పూర్తి చేసిన మహిళలకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. అనంతరం ముఖ్య అతిథిని అధ్యాపకులు, విద్యార్థులు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కోఆర్డినేటర్ కె. శైలజ, ఎస్. అప్పనమ్మ, జి. హారతి, డా. వై. పద్మ, డా. కె. శకుంతల, ఎం. నాగమోహన్ రావు, జి. సాయికుమార్, ఆర్. మౌనిక, బి. శ్రీనివాసరావు, ఎన్. ఆనంద్, కె. లక్ష్మీ ప్రసన్న, ఆర్. కిరణ్మయి, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలి.

**-యూటీయఫ్ రణ భేరి డిమాండ్**

**టీ.మీడియా ,మార్చి24,చింతూరు**

ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా చింతూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఒక రోజు రిలే నిరాహార దీక్ష కార్యక్రమానికి యూటీయఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు పి.కిష్టయ్య అధ్యక్షతన వహించారు.రణ భేరి 3.ఉ రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి యూటీయఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు పి. కృష్ణయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వకాలంలో 11వ పిఆర్ సి అమలుతోబాటు, ఆర్థిక ప్రయోజనాలు అందించడం ,ఉద్యోగులకు 12వ పి ఆర్ సి 01.07.2023 నుండి అమలు కావలసి ఉందన్నారు. ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడిచినా ఇంత వరకు 12వ పి ఆర్ సి కమిటీ కి చైర్మన్ ని నియమించలేదని వాపోయారు. 29% ఇంటిరిమ్ రిలీఫ్ ఫండ్ ఇవ్వాలని, హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని, బకాయి పడ్డ డీ. ఏ లు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఉపాధ్యాయుల రణ భేరి 3.ఉ ఒక్క రోజు రిలే నిరాహార దీక్ష కు చిచ్చుడి. మురళి, ఎం. పి. పి ఎస్ అమల, చట్టి, ప్రసన్న కూమర్, పి. లక్ష్మణ్ లు సంపూర్ణ మద్దతు తెలిపారు. చింతూరు తహసీల్దార్ గారికి మెమొరాండం ఇవ్వడం జరిగింది.ఈ దీక్షలో నాలుగు మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి. కన్నారావు, కె. శ్రీనివాస్, బి. ముత్తయ్య, సోమరాజు, జగదీష్, యన్. రామకృష్ణ, యస్. నాగేశ్వరావు, యు. వెంకటనారాయణ, వాసు, ప్రసాద్, వీర్రాజు, పాపారావు, లచ్చి రెడ్డి, మహతి, శాంతి కుమారి, రాజు తదితరులు పాల్గొన్నారు.





## మై భారత్ యువ మండల్ వికాస్ అభియాన్

**టీ మీడియా, మార్చి 24, ముదిగొండ :**మై భారత్ ఖమ్మం విభాగం ఆధ్వర్యంలో, డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతల ఆదేశాల మేరకు, అకౌంట్స్ అండ్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కమరతపు భానుచందర్ సహకారంతో ముదిగొండ మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవన్‌లో 'మై భారత్ యువ మండల్ వికాస్ అభియాన్' కార్యక్రమాన్ని ప్రజ్వల యువజన సంఘం అధ్యక్షులు చింతమాల పాపయ్య ఆధ్వర్యంలో ఉత్సాహంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ముదిగొండ, మధిర, కూసుమంచి, సత్తుపల్లి, ఏన్కూరు, కల్లూరు మండలాలకు చెందిన యువతకు మై భారత్ పోర్టల్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అలాగే యువతతో ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్లు చేయించి, నమోదు పూర్తి చేసుకున్న వారికి సంస్థ తరఫున స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపిఎం డి. సత్యనారాయణ, ప్రోగ్రామ్ ఆఫీసర్ కె. భానుచందర్ హాజరయ్యారు. కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షులు చింతమాల పాపయ్య, వి. శ్రీకాంత్, లెనిన్ నరసయ్య, వాలంటీర్లు రోహిత్, నరేందర్, మహిళా సంఘాలు, యువజన సంఘాల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో యువతీ యువకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రూ. 2.09 కోట్ల ధర పలికిన పండితాపురం పశువుల సంత

**-కలెక్టర్‌కు నివేదిస్తామని అధికారులు వెల్లడి**

**టీ మీడియా, మార్చి 24, కామేపల్లి:**రాష్ట్రంలో అతిపెద్ద పశువుల సంతగా పేరుగాంచిన కామేపల్లి మండలం పండితాపురం శ్రీకృష్ణ ప్రసాద్ పశువుల సంత ఈసారి కోట్లలో ధర పలికింది. మంగళవారం సంత భవనంలో నిర్వహించిన బహిరంగ వేలంపాటలో చివరకు రూ. 2 కోట్లు 9 లక్షలకు సంత హక్కులు దక్కాయి.ఇప్పటికే మూడుసార్లు వేలంపాట నిర్వహించినప్పటికీ కనీస మద్దతు ధర రాకపోవడంతో అధికారులు వాయిదాలు వేస్తూ వచ్చారు. ఈసారి జరిగిన వేలంలో పండితాపురం గ్రామానికి చెందిన గిరిజన యువకులు భూక్య వీరన్న, బోడా శ్రీను, దారావత్ వినోద్ కుమార్, దారావత్ విన్ని బాబు మధ్య పోటాపోటీగా వేలంపాట కొనసాగింది. చివరకు భూక్య వీరన్న రూ. 2.09 కోట్లకు సంతను దక్కించుకున్నారు.గత ఏడాది సంతకు మద్దతు ధర రాకపోవడంతో ఆ విషయాన్ని జిల్లా కలెక్టర్‌కు నివేదించనున్నట్లు అధికారులు తెలిపారు. కలెక్టర్ నిర్ణయం మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.అయితే, గతంలో మాదిరిగా ఈ సంతకు భారీ ఎత్తున పశువులు, గేదెలు రావడం లేదని, కోట్ల రూపాయలతో వేలం దక్కించుకున్న తమకు నష్టాలు వాటిల్లే అవకాశం ఉందని గిరిజన యువకులు ఆందోళన వ్యక్తం చేశారు. గత ఏడాది కూడా సంత హక్కులు తీసుకుని నష్టపోయామని కాంట్రాక్టర్ వీరన్న వెల్లడించారు.

ఈ సంత ద్వారా సుమారు 30 మంది యువకులకు ఉపాధి లభిస్తుందని, అందుకే వేలంపాటలో పాల్గొన్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దారావత్ అనురాధ, ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, డీఎల్పీవో విజయలక్ష్మి, ఎంపీడీవో రవీందర్, ఎంపీఓలు వివీఎస్ శాస్త్రి, రవీంద్ర ప్రసాద్, జీఎస్ నారాయణ, శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు నెహ్రూ, శంకర్, విజయ్ కుమార్, నాగేంద్రబాబు, ప్రవీణ్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై శ్రీకాంత్ సారథ్యంలో ఏఎస్ఐ వెంకటరత్నం ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.



## డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

**'ఈగల్ టీం' అవగాహన సదస్సు**

**టీ మీడియా, మార్చి 24, కొణిజర్ల:**యువత భవిష్యత్తును దెబ్బతీస్తున్న మాదకద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, డ్రగ్స్ రహిత సమాజ స్థాపనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కొణిజర్ల పోలీస్ శాఖ పిలుపునిచ్చింది. మంగళవారం కొణిజర్ల మండలంలోని పలు ప్రాంతాల్లో 'ఈగల్ టీం' ఆధ్వర్యంలో నార్కోటిక్ డ్రగ్స్‌పై విస్తృత అవగాహన సదస్సులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పోలీస్, రెవెన్యూ, మండల పరిషత్, అటవీ శాఖ, ఎక్సైజ్ మరియు విద్యాశాఖల అధికారులు సంయుక్తంగా పాల్గొన్నారు. మండలంలోని పల్లిపాడు, కొణిజర్ల గ్రామాల్లో పర్యటించడంతో పాటు, తనికెళ్లలోని విజయ ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.విజయ ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన కార్యక్రమంలో అధికారులు మాట్లాడుతూ, డ్రగ్స్ అలవాటు కేవలం ఒక వ్యక్తిని మాత్రమే కాకుండా, ఒక కుటుంబాన్ని మరియు దేశ భవిష్యత్తును నాశనం చేస్తుందని హెచ్చరించారు. సరదాగా ప్రారంభమయ్యే వ్యసనాలు జీవితాంతం విషాదాన్ని మిగుల్చుతాయని, డ్రగ్స్ కేసుల్లో చిక్కుకుంటే భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలకు, వీసాలకు అనర్హులవుతారని ఈ సందర్భంగా అధికారులు యువతకు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.ఓ, ఎం.పి.డి.ఓ, ఎక్సైజ్, అటవీ శాఖ అధికారులు, విద్యాశాఖ ప్రతినిధులు, కాలేజీ యాజమాన్యం, ఈగల్ టీం సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

